# అనకాపల్లి జిల్లా పోలీసులు శ్రమదానం





- ప్లాస్టిక్ రహిత సమాజానికి బాటలు
- స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ప్రత్యేక కార్యక్రమం

**అనకాపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా, ఫిబ్రవరి నెల థీమ్‌గా ప్రకటించిన "ప్లాస్టిక్ కాలుష్య నివారణ మరియు అవగాహన"పై అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఆదేశాల మేరకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో శ్రమదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

అదనపు ఎస్పీల నేతృత్వంలో స్వచ్ఛందంగా శ్రమదానం..

అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్. మోహనరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యాలయ గదులు, రికార్డు రూమ్‌లు, పార్కింగ్ ప్రాంతాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసి, పర్యావరణ హితంగా నిర్వర్తించారు.

'జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్' వైపు అడుగులు

కార్యాలయంలో చెత్తను వేరు చేసే విధంగా ప్రత్యేక డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో కార్యాలయాన్ని పూర్తిగా ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు 'జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్' చర్యలు ప్రారంభించారు. పరిశుభ్రత వల్ల కార్యాలయ పనితీరు మెరుగుపడటంతో పాటు, సిబ్బంది ఆరోగ్యం కూడా కాపాడబడుతుందని అధికారులు పేర్కొన్నారు.

పర్యావరణ సమతుల్యత కోసం మొక్కల నాటకం..

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే ఉద్దేశంతో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. హరిత వాతావరణం సృష్టించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. "పర్యావరణ పరిరక్షణలో కూడా పోలీస్ శాఖ ఆదర్శం కావాలి"

ఈ సందర్భంగా అదనపు ఎస్పీలు మాట్లాడుతూ, "ప్లాస్టిక్ భూమికి, మానవ ఆరోగ్యానికి పెను ముప్పు. ప్రతి పోలీస్ స్టేషన్, కార్యాలయం ప్లాస్టిక్ రహితంగా మారాలి. ప్రజలకు రక్షణ కల్పించడం మాత్రమే కాకుండా, పర్యావరణ పరిరక్షణలో కూడా పోలీస్ శాఖ ఆదర్శంగా నిలవాలి" అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ జీ.ఆర్.ఆర్.మోహన్, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాలసూర్యారావు, లక్ష్మి, ఎస్సైలు ప్రసాద్, సురేష్ బాబు, సత్యనారాయణతో పాటు కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోపాలపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్లో సమీక్ష సమావేశం

- ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్‌కుమార్





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** స్థానిక పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం మండల సబ్జెక్ట్ సముదాయ సమావేశాలపై జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో

జెడ్పీ హై స్కూల్‌లో సమావేశాల పరిశీలన

ఫిబ్రవరి నెలలో నిర్వహిస్తున్న గోపాలపట్నం మండల సబ్జెక్ట్ ఆధారిత మరియు ప్రాథమిక పాఠశాల సముదాయ సమావేశాలను విద్యాశాఖాధికారి ఈ రోజు గోపాలపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సందర్శించి సమీక్షించారు.

సమావేశాల నిర్వహణ తీరు, అమలు విధానం, ఉపాధ్యాయుల పాల్గొనిక వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. బోధనా మెళకువలపై ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం. సబ్జెక్ట్ ఆధారిత సముదాయ సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులను ఉద్దేశించి డీఈఓ మాట్లాడుతూ బోధనా నైపుణ్యాలు, పాఠ్యాంశాల సమర్థ అమలు, తరగతి గదిలో వినూత్న పద్ధతుల వినియోగం వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థుల అభ్యాస ఫలితాలు మెరుగుపడేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు.

"100 రోజుల ప్రణాళిక" అమలుపై దృష్టి

ఈ సందర్భంగా "100 రోజుల ప్రణాళిక" అమలు ప్రగతిని సమీక్షించిన ఆయన, విద్యార్థుల శతశాతం ఉత్తీర్ణత సాధన లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిని గుర్తించి ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

సముదాయ సమావేశాలు ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాల పెంపుకు సమర్థ వేదికగా ఉపయోగించుకోవాలని డీఈఓ దిశానిర్దేశం చేశారు. పరస్పర అనుభవాలను పంచుకోవడం ద్వారా బోధనలో నాణ్యత పెంపొందుతుందని తెలిపారు. అధికారులు, ప్రధానోపాధ్యాయుల పాల్గొనిక ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వై.వి.ఎస్.వేణుగోపాల్, మండల విద్యాశాఖాధికారి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ పశ్చిమలో 1సెంట్ భూమి పట్టాల పంపిణీ

ప్రభుత్వ విప్ గణబాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు పట్టాల అందజేత





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** స్థానిక గోపాలపట్నంలోని విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో 1సెంట్ భూమికి అర్హత పొందిన వార్డుల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు హాజరై, లబ్ధిదారులకు పట్టాలను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో టీడ్కో హౌసులు మరియు 1సెంట్ భూమి పథకాల విషయంలో ఎటువంటి పురోగతి సాధించలేకపోయారని విమర్శించారు.

అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వకుండా పథకాలను నిర్వీర్యంగా వదిలేయడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. త్వరలో టీడ్కో హౌసులకు ఎంపికైన లబ్ధిదారులకు గృహ ప్రవేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని గణబాబు వెల్లడించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

1సెంట్ భూమి పట్టాలు అందుకున్న లబ్ధిదారులు గణబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న తమ స్వంత భూమి కల నెరవేరిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, ఏపీడి చిరంజీవి మరియు కూటమి నేతలు నారిపిన్ని సత్తిరాజు, యలమంచిలి ప్రసాద్, కంపర ఆనంద్, బంగారు తులసిరామ్, శరగడం అరుణ్, నాగులపల్లి లత కుమార్, కనకకుమార్, పట్నాల అరుణ్ కుమార్, బొడ్డేటి విజయకుమార్, దాడి సురేష్, పిడుగు మంగలక్ష్మీ, కవిత, కొల్లి అప్పారావు, గౌరీ తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో లబ్ధిదారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## స్వచ్ఛ ఆంధ్రా - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే గణబాబు






గోపాలపట్నం ఎస్సార్ ఆసుపత్రిలో ప్రభుత్వ విప్ గణబాబు పర్యటన

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్రా - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ రోజు పశ్చిమ నియోజకవర్గంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు గోపాలపట్నంలో ఉన్న ఎస్సార్ ఆసుపత్రిను సందర్శించారు. ఆసుపత్రిలో అమలు చేస్తున్న పరిశుభ్రత చర్యలు, ముఖ్యంగా బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఉపయోగిస్తున్న బార్‌కోడ్ విధానాన్ని ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో బయోమెడికల్ వ్యర్థాలను సేకరించడానికి అమలు చేస్తున్న బార్కోడ్ సిస్టమ్ పై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి విభాగంలో ఉత్పత్తి అయ్యే వైద్య వ్యర్థాలను ప్రత్యేక బిన్‌లలో వర్గీకరించి, వాటికి బార్‌కోడ్ ట్యాగ్‌లు అమర్చి, సురక్షితంగా నిల్వ చేసి, నిర్దిష్ట సంస్థల ద్వారా తరలించే విధానాన్ని గణబాబు అభినందించారు.

ఈ విధానం వల్ల వ్యర్థాల ట్రాకింగ్ సులభతరం కావడంతో పాటు పారదర్శకత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో గణబాబు నేరుగా మాట్లాడి, ఆసుపత్రి పరిశుభ్రత ప్రమాణాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణం, వార్డులు, శౌచాలయాలు శుభ్రంగా ఉన్నాయని పలువురు రోగులు అభిప్రాయం వ్యక్తం చేశారు. అందిస్తున్న వైద్యసేవలు మరియు పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేసిన రోగులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా శానిటేషన్ సిబ్బందితో సమావేశమై, ఆసుపత్రిలో రోజువారీగా వ్యర్థాలను సేకరించే విధానం, వాటి వర్గీకరణ, రవాణా ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు.

సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, అవసరమైన భద్రతా పరికరాలు, గ్లౌవ్స్, మాస్కులు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా గణబాబు గారు మాట్లాడుతూ, "స్వచ్ఛతే ఆరోగ్యానికి మూలం. ప్రతి ఆసుపత్రి పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించగలం. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్రా - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి," అని తెలిపారు. ఈ పర్యటనలో స్థానిక నాయకులు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

## గోపాలపట్నం రైతు బజార్‌లో జీరో లిట్టర్ గవర్నెన్స్ కార్యక్రమం

- స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా అవగాహన ర్యాలీ
- రైతులు, వ్యాపారుల స్వచ్ఛ ప్రతిజ్ఞ



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** స్థానిక గోపాలపట్నం రైతు బజార్‌లో స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం భాగంగా "జీరో లిట్టర్ గవర్నెన్స్" కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా నియంత్రించడం, తడి-పొడి చెత్తను వేరు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమానికి వార్డ్ ప్రెసిడెంట్ కంపర ఆనంద్, సానిటరీ ఇన్స్పెక్టర్ గోపి, సచివాలయ సిబ్బంది హాజరై రైతులు, వ్యాపారులకు పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

మార్కెట్ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరూ "స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞ" చేసి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కట్టుబడి ఉంటామని ప్రకటించారు. అనంతరం రైతు బజార్ పరిసరాలను శుభ్రపరిచి, పరిశుభ్రతపై సందేశాన్ని ప్రజలకు చాటిచెప్పేందుకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ అధికారి జి. ప్రసాద్, ఆయన సహాయకులు జి. శ్రీనాథ్, స్థానిక రైతులు, వ్యాపారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతు బజార్‌ను స్వచ్ఛతలో ఆదర్శంగా నిలపాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

## నక్కపల్లిలో జూద శిబిరంపై పోలీసుల ఆకస్మిక దాడి

- నగదు రూ.11,460, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం
- పోలీస్ అదుపులో పలువురు నేరస్తులు



**నక్కపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** అనకాపల్లి జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మరియు నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నక్కపల్లి మండలంలో జూద శిబిరంపై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు.

రహస్య సమాచారం ఆధారంగా దాడి

నక్కపల్లి మండలం సెట్టిబలిజిపేట శివారు ప్రాంతంలో కొందరు వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది.

ఈ మేరకు ఇన్‌స్పెక్టర్ మురళి నేతృత్వంలో ఎస్సై సన్నీబాబు మరియు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సోదాలు నిర్వహించారు. దాడిలో జూదగాళ్ల వద్ద నుండి పోలీసులు కింది వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.


నగదు రూ. 11,460లు, మొబైల్ ఫోన్లు 3, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. జూదానికి పాల్పడుతున్న వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని, సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు వెల్లడించారు.

## సింహాచలం శ్రీ స్వామివారిని దర్శించుకున్న గోవా రాష్ట్ర గవర్నర్

దేవస్థానంలో అతిథులకు ఘన స్వాగతం పలికిన అధికారులు



**సింహాచలం, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం, భక్తకోటికి ఇలవేల్పు, క్షేత్రరాజు శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారు వెలసి ఉన్న సింహాచలం ఆలయం నేటికీ విశ్వాసం, భక్తి, సంప్రదాయం కలిసిన పవిత్ర క్షేత్రంగా వెలుగొందుతోంది. అలాంటి దివ్యక్షేత్రాన్ని గోవా రాష్ట్ర గౌరవనీయ గవర్నర్ మరియు స్వామివారి దేవస్థానం అనువంశిక ధర్మకర్త అయిన పూసపాటి అశోక్ గజపతిరాజు దంపతులు శనివారం పుణ్యక్షేత్ర దర్శనం చేశారు. వారి రాకతో సింహగిరి ఆవరణమంతా భక్తి పరవశంతో నిండిపోయింది. దేవస్థానం తరఫున ఆలయ కార్యనిర్వహణాధికారి జె.వెంకట్రావు గౌరవ అతిథులకు ఘన స్వాగతం పలికారు.

ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, సీతారామచార్యులు, వేద పండితులు, నాదస్వర బృందం సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం అందించారు. వేదఘోషల మధ్య రాజవంశీయులకు ఆత్మీయ ఆహ్వానం పలకడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అశోక్ గజపతిరాజు దంపతులు ముందుగా స్వామివారి కప్పస్తంభాన్ని ఆలింగనం చేసి, అనంతరం బేడా మండపంలో ప్రదక్షిణ నిర్వహించారు. ఆ తరువాత అంతరాలయంలో ప్రవేశించి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. వేద పండితులు దంపతులకు వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం దేవస్థానం తరఫున స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి, జ్ఞాపికలు మరియు ప్రసాదాలను అందజేశారు. రాజవంశీయులు, స్వామివారి అనువంశిక ధర్మకర్తలుగా వారి దర్శనం ఆలయానికి ఒక విశిష్ట ఘట్టంగా నిలిచిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ సహాయక కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, రమణమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామరాజు, ఇంజనీరింగ్ అధికారులు, పర్యవేక్షణ అధికారులు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు. గవర్నర్ దంపతుల రాకతో సింహాచల క్షేత్రం మరింత శోభాయమానంగా వెలిగిందని, ఈ సందర్భం సింహగిరి చరిత్రలో మరో మధుర ఘట్టమని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com